www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 13 జులై 2024
5
చిత్తూరు



జైన్ ఫామ్ ఫ్రెష్‌ను కలెక్టర్ సందర్శన



మామిడి గుజ్జు తయారీ విధానాన్ని తెలుసుకుంటున్న కలెక్టర్

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని 100 గొల్లపల్లిలోని జైన్ ఫామ్ ఫ్రెష్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సందర్శించారు. కలెక్టర్‌కు జైన్ సంస్థ తరపున సమీర్ శర్మ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ సమీర్ శర్మ ప్రాసెసింగ్ విధానాన్ని కలెక్టర్‌కి కూలంకశంగా వివరించారు. కలెక్టర్ జైన్ కర్మాగారం పనితీరు గుజ్జు తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

పట్టణాభివృద్ధిని పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్



ప్రజాశక్తి-కుప్పం: కుప్పం డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్గా నియమితులైన వికాస్ మర్మత్ తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌తో కలిసి కుప్పం పట్టణ పరిధిలో పర్యటించారు. ఇందులో భాగంగా రాజావారి పార్కు, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాలను పరిశీలించడంతో పాటు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పీఎస్ మునిరత్నం, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పన్ను బకాయిలను చెల్లించండి: జెసి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలోని చిత్తూరు నగరపాలక, పురపాలక, గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని జెసి పి.శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జెసి ఛాంబర్‌లో జిల్లా స్థాయి గ్రంథాలయ పన్ను సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగరపాలక, పురపాలక, గ్రామ పంచాయతీలు వసూలు చేసిన ఆస్తి పన్నులో 8శాతంను జిల్లా గ్రంథాలయ సంస్థకు విధిగా చెల్లించాల్సి ఉంటుందని, 2007-08 నుంచి 2023-24 వరకు ఈ బకాయిలను చెల్లించలేదని అన్నారు. బకాయిలను తిరిగి చెల్లించి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. సమావేశానికి డిపిఓ లక్ష్మీ, జిల్లా ఆడిట్ ఆఫీసర్ కృష్ణా రెడ్డి, పుంగనూరు, నగరి, పలమనేరు మున్సిపల్ కమీషనర్లు నరసింహ ప్రసాద్, వెంకట్రామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ శాఖ సెక్రెటరీ పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి ఉద్యోగాలు అమ్ముకున్నారు: సప్తగిరి ప్రసాద్



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: భూములను, గనులను, ఇసుకను పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు దోచుకున్నరు. కానీ ఎవరికి తెలియని విధంగా నిరుద్యోగుల కడుపు కూడా కొట్టి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నారని శుక్రవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆరోపించారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారుల్ని తన గుప్పెట్లో పెట్టుకొని ఎన్నికలు నోటిఫికేషన్‌కి రావడానికి 15రోజులు ముందర దాదాపు 700మందిని ఫీల్డ్ అసిస్టెంట్లనుగా, కంప్యూటర్ ఆపరేటర్స్‌గా ఆఫీస్ అసిస్టెంట్‌గా మరి ఇతర ఉద్యోగాలు పేరుతో కనీసం అప్లికేషన్స్ వెరిఫై కూడా చేయకుండా నియమించుకున్నారన్నారు. తగినటువంటి అర్హతలు లేకపోయినా వాళ్ళ దగ్గర ఒక్కొక్క ఉద్యోగానికి 5 లక్షల నుండి 10 లక్షలు వసూలు చేసి నిరుద్యోగులు కడుపు కొట్టారు. ముఖ్యంగా తన సొంత నియోజకవర్గంలో 25 సబ్ స్టేషన్లలో దాదాపు 100 మందిని నియమించుకుని పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారు. పెద్దిరెడ్డి పేరు చెప్పి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు. ఇప్పటికైనా పెద్దిరెడ్డి తాను దోచుకున్న డబ్బులు అన్ని తీసుకొని వచ్చి అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉండిలో వేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మోహన్ రాజ్, సునీల్ చౌదరి, మధు యాదవ్, బాబు నాయుడు పాల్గొన్నారు.

తోడేయ్.. తరలించేయ్..



- పేట్రేగిపోతున్న ఇసుక తోడేళ్లు..
- విధానంలోనే మార్పు.. దోపిడీ ఒక్కటే
- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- పాలకులు మారినా.. అధికారులు వారేగా..

ప్రభుత్వం మారింది. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చింది. అయితే దోపిడీలో పాత విధానమే ఎలాంటి మార్పు లేదు.. వాగు, వంక, చెరువు, నది ఎదైతేనేం.. తోడేయ్.. తరలించేయ్.. అన్న చందంగా ఇసుకను అనుమతులు లేకుండా దోచేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఇసుక పాలసీ విధానంలో నూతన ప్రభుత్వం కొన్ని నియమ నిబంధనలు తీసుకొచ్చింది. నిర్దేశించిన రీచ్‌ల నుంచే పూర్తి అనుమతులకు ఉచితంగా ఇసుకను ఇస్తున్నారు. దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక విజిలెన్స్, జిల్లా స్థాయి కమిటీని నియమించింది ప్రభుత్వం. దోపిడీకి కారెవరూ అడ్డు అనుకున్న ఇసుకాసురులు మాత్రం ఎక్కడపడితే అక్కడ అడ్డూఅదుపూ లేకుండా ట్రాక్టర్లతో ఇసుకను తోడేస్తున్నారు. పాలసీ మారినా దోపిడీలో పాత పద్ధతి మారలేదనే ఆరోపణలు జోరందుకున్నాయి. - ప్రజాశక్తి-పూతలపట్టు

ఇసుక తరలింపునకు సంబంధించి కొత్త ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. ఈ విధానం ద్వారానే ఇసుక రవాణా కొనసాగాలని ఇందులో జిల్లా పాలనాధికారితో పాటు మరి కొంత మందిని కమిటీగా నిర్ణయించింది. అధికారుల అనుమతుల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరలను అనుసరించి ఇసుక రవాణా జరగాల్సి ఉంది. అయినా అవేమీ పట్టని కొంతమంది ప్రజా ప్రతినిధులు, అనుయాయులు అధికారంలోకి వచ్చిన వెంటనే జెసిబిలు దింపి నదుల్లోని ఇసుకను తోడడం మొదలుపెట్టారు. పూతలపట్టు నియోజకవర్గంలో తవ్వకాలు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదలయ్యాయి. జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న నియోజకవర్గంలో యంత్రాలతో నిరంతరాయంగా తవ్వకాలు చేస్తున్నారు. ఇది చూసి అధికారులే నివ్వెరిపోతున్నారు. ఇంకా పట్టుమని నెల రోజులు కూడా అధికారంలోకి రాకముందే ఈ రకంగా మొదలుపెడితే ఎలాగ అంటున్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే..

నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి రోజే కొంతమంది పూతలపట్టు నియోజకవర్గం పరిధిలోని వాగులు, వంకల్లో జెసిబిలను దింపి ఇసుకను తోడేశారు. ఈ పరిస్థితిని గమనించిన కొంతమంది అధికార పార్టీ ప్రతినిధులే అడ్డు చెప్పడంతో అక్రమాలు కాస్త సద్దుమణిగాయి. ప్రస్తుతం జెసిబిలతో కాకుండా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఖాళీ ప్రదేశాలలో భారీ ఎత్తున డంపింగ్ చేసుకుంటున్నారు.

కొత్త విధానం వచ్చేలోపే తోడేశారు

ప్రభుత్వం ఇసుకపై కొత్త విధానాన్ని తీసుకొచ్చేలోపే అనుమతులు ఉన్నా.. లేకున్నా తమ పని తాము కానిచ్చేందుకు కొంతమంది నేతలు సిద్ధమయ్యారన్న ఆరోపణలు అప్పటిలో గట్టిగా వినిపించాయి. ఆ తర్వాత పరిస్థితి ఏ రకంగా ఉంటుందో అంతలోపే కావలసినంత తోడేసి సొమ్ము చేసుకుంటే సరిపోతుందన్న ఉద్దేశంతో పని మొదలుపెట్టారు. దీన్ని నిలువరించాల్సిన అధికార యంత్రాంగం ఏమి చేయాలో పాలు పోని పరిస్థితుల్లో ఉండిపోయింది. ఎన్నికల సమయంలో నియమితులైన రెవిన్యూ పోలీస్, అధికారులు దీని పట్ల గట్టిగా వ్యవహరిస్తే ఎటువంటి పరిణామాలు ఎదురుచూడాల్సి వస్తుందోనని భయపడాల్సిన పరిస్థితి నెలకొంది అన్న ఆరోపణలు వినిపించాయి. ప్రస్తుతం కూడా నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిత్యం పదుల సంఖ్యలో తెల్ల బంగారం తరలిపోతుంది. ఈ రకంగా సహజ వనరుల దోపిడి పాలకులు మారిన తీరు మారలేదంటూ సామాన్యులు వాపోతున్నారు.



డంప్ చేసిన ఇసుక

రైల్వే ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు



- స్టేషన్ అభివృద్ధికి చొరవ తీసుకుంటాం..
- చిత్తూరు రైల్వే స్టేషన్ తనిఖీలో ఎంపి దగ్గుమళ్ళ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రయాణికుల సౌకర్యాలను పెంచుతూ చిత్తూరు రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నట్లు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు తెలిపారు. శుక్రవారం చిత్తూరు రైల్వేస్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ మాస్టర్ సిబ్బందితో రైల్వేస్టేషన్ అభివృద్ధిపై ఆరా తీశారు. చిత్తూరు రైల్వే స్టేషన్ మీదుగా 36రైళ్లు ప్రయాణిస్తున్నాయని అందులో ఆరు మాత్రమే స్టేషన్లో ఆగడం లేదన్నారు. అన్ని రకాల రైళ్లు ఆగే విధంగా ఉన్న అవకాశాలను రైల్వే జనరల్ మేనేజర్‌తో చర్చించనున్నట్లు తెలిపారు. స్టేషన్ అభివృద్ధి కోసం రూ. 12కోట్లతో ఆధునీకరణ పనులు ప్రారంభమయ్యాయని ఇప్పటివరకు 35శాతం పనులు పూర్తయినట్లు చెప్పారు. అలాగే రైల్వే సిబ్బంది సమస్యలను రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకుపోనున్నట్లు చెప్పారు. 15 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పెర్మినెంట్ విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో స్టేషన్‌ను ప్రయాణికుల సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

వినతులపై కాలయాపనొద్దు..

- జవాబుదారీతనం ఉండాలి
- ప్రజా సమస్యలపై వెంటనే స్పందించండి
- రెవెన్యూ అధికారుల సమీక్షలో జెసి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎన్నికల విధుల్లో రెవెన్యూ శాఖ సమర్థవంతంగా పని చేసిందని, ఇక ప్రజా సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని జెసి పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఛాంబర్ నుంచి ఆర్‌డిఓ, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల వద్ద నుంచి అందిన వినతుల పట్ల కాలయాపన తగదని, వెటనే పరిష్కార మార్గాలు చూడాలని ఆదేశించారు. సీఎం కుప్పం పర్యటనలో భాగంగా అందిన వినతులు, సీఎం సహాయ నిధికి అందిన అర్జీలు, జనన, మరణ ధ్రువపత్రాల పంపిణీ, ఏపీ సేవా సర్వీసెస్, పౌర సరఫరాల శాఖ ద్వారా నిత్యావసరాల పంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. 2024 జూన్ 18 నుంచి జిల్లాలో అందిన అర్జీలను శాఖల వారీగా పంపడం జరిగిందని, ప్రతి అధికారి ప్రతి రెండు గంటలకు ఒకసారి శాఖాపరంగా మెయిల్స్‌ను పరిశీలించి వినతులపై అధికారులు వెంటనే స్పందించాలని తెలిపారు. రెవెన్యూకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలన నివేదికతో చర్యలు చేపట్టాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్‌ఎల్‌ఏకు వెళ్లకుండా అర్జంటుగా నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. ప్రతి మండలంలో జరుగుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థను తహశీల్దార్లు పర్యవేక్షిస్తూ క్షేత్ర స్థాయిలో డిటి/సీనియర్ అసిస్టెంట్/జూనియర్ అసిస్టెంట్ పరిశీలించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు డిఆర్‌ఓ బి.పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవానీ, డిఎస్‌ఓ శంకరన్, డిఎల్‌డిఓ రవికుమార్, ఏడి సర్వే గౌస్‌బాషా, ట్రాన్స్కో ఈఈ హరి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జాబితా ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: హిందీ భాష స్కూల్ అసిస్టెంట్లకు ఉమ్మడి సీనియర్ జాబితా ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఏపీటీఎఫ్ నాయకులు శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్, ప్రధాన కార్యదర్శి ముక్తర్ అహ్మద్ మాట్లాడుతూ తెలుగు, హిందీ భాష స్కూల్ అసిస్టెంట్లకు ఉమ్మడి సీనియర్ జాబితా ప్రకారం ప్రమోషన్లలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పును, కమీషనర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను అందించి వివరించారు. జిల్లా విద్యాశాఖధికారి దీనిపై స్పందిస్తూ, ఇంకొక వారం రోజుల్లో తప్పకుండ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షులు జగదీష్, నాయకులు అమర్నాథ్ రెడ్డి, కృష్ణమూర్తి, గుణశేఖర్ రెడ్డి, కుమారి, మధు, మునీర్ అహ్మద్ పాల్గొన్నారు.


నిరంతర శిక్షణతోనే నిజమైన రక్షణ సాధ్యం: ఎస్పీ





ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నిరంతర శిక్షణతోనే నిజమైన రక్షణ సాధ్యమవుతుందని ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. గన్ మ్యాన్‌లకు శుక్రవారం మొదటి ఫైరింగ్ ప్రాక్టీసులో భాగంగా గంగాధర నెల్లూరు వద్ద చిత్తూరు పోలీస్ డిపార్టుమెంటుకు చెందిన ఫైరింగ్ రేంజ్‌లో గన్ మ్యాన్లు ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తుండగా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ కూడా స్వయంగా పలు రకాల తుపాకులతో నీల్ పొజిషన్, స్టాండింగ్ పొజిషన్, లయింగ్ పొజిషన్‌లో అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వర రావు, ఇతర అధికారులు కూడా ఫైరింగ్ ప్రాక్టీసు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలకమని అందులోనూ ప్రజాప్రతినిధులకు, పోలీసు అధికారులకు రక్షణగా గన్ మ్యాన్లు విధులు నిర్వహించే వారు అత్యవసర సమయాలలో ప్రాణ రక్షణకు ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని తెలిపారు. ఫైరింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్‌లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్‌లో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ ప్రాక్టీసెస్‌ను జాగ్రత్తగా చేయవలెనని ఆదేశించారు. అనంతరం గన్‌మ్యాన్‌లకు ఫైరింగ్ ప్రక్రియ గూర్చి ఎస్పీ పలు సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే బుల్ పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు. అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని తెలిపారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీసులో ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వర రావు, ఏఆర్ డిఎస్పీలు మహబూబ్ బాషా, ఇలియాజ్ బాషా, ఆర్ఐ అడ్మిన్ సుధాకర్, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మకు పట్టువస్త్రాల సమర్పణ



ప్రజాశక్తి-పూతలపట్టు: ఆషాడ మాసం సందర్భంగా శ్రీ స్వయంభు కాణిపాకం వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం తరపున విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ వారికి గురువారం పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ దంపతులు పవిత్ర సారెను సమర్పించారు. ముందుగా కనక దుర్గమ్మ ఆలయం వద్దకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనంతరం ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ఆషాడ సారె సమర్పించారు.

గ్రామాలకు అతి చేరువగా ఉన్నత విద్యాలయాలు

- ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



ప్రజాశక్తి-పెద్దపంజాణి: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మరింత దగ్గరగా నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసిందని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల అనుబంధంగా జూనియర్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఏర్పాటుకు సహకరించిన ప్రజా ప్రతినిధులు, దాతలను ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల పూర్వ వైభవం ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా ప్రతి ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డప్ప, మాజీ ఎంపిపి విజయభాస్కర్ రెడ్డి, డిప్యూటీ డిఈవో పురుషోత్తం, ఎంఈవో గోపాల్ రెడ్డి, తులసిరామ్, హెచ్ఎం కేశవ పిళ్ళై, జెడ్పీటిసి సుష్మ కీర్తి, సర్పంచ్ అఖిలా, మాజీ జడ్పీటీసి చెంగారెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, నాగరాజు రెడ్డి పాల్గొన్నారు.

'మలేరియా పట్ల జాగ్రత్త'



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లి గ్రామాన్ని జిల్లా మలేరియా బృందం శుక్రవారం సందర్శించారు. గ్రామంలో జ్వరాలు వ్యాపిస్తున్నాయనే సమాచారంతో సబ్ యూనిట్ అధికారి జయశంకర్, జిల్లా అదనపు మలేరియా అధికారి రామచంద్రారెడ్డి, డాక్టర్ విజయచంద్ర వారి బృందంతో శుక్రవారం అక్కడికి చేరుకొని పరిసర ప్రాంతాల పరిశీలన ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింటా పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్నవారికి తగు మందులు, మాత్రలు అందించారు. అనంతరం కమ్మనపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఏపీ గురుకుల పాఠశాల ఏపీ మోడల్ కేజీబీవీ పాఠశాల సందర్శించి అక్కడ ఉన్న పరిసర ప్రాంతాలను విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మూడు పాఠశాలల్లో విద్యార్థులకు జ్వరం లేనట్లు నిర్ధారించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌చందర్, హెల్త్ ఎడ్యుకేషన్ సావిత్రి, సూపర్వైజర్ గోపి, ఏఎన్ఎం పద్మ, జ్యోత్స్న, అమరమ్మ, విజయమ్మ, పంచాయతీ సెక్రెటరీ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లె గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ శోభ తెలిపారు. పాఠశాలలో భౌతికశాస్త్రం, గణితం, తెలుగు పాఠ్యాంశాల బోధనకు ఉపాధ్యాయులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆటో నగర్ ఏర్పాటుకు స్థల పరిశీలన



ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణ పరిధిలో ఆటో నగర్ ఏర్పాటుకు పనులు ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఏపిఐఐసి జోనల్ మేనేజర్ కుప్పం పట్టణంలో పర్యటించారు. తంబిగానిపల్లి, మోడల్ కాలనీ ప్రాంతాలలో స్థలాలను పరిశీలించి ఆటో నగర్ ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామన్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, పలు కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

హామీలు విస్మరిస్తే.. ఉద్యమం తప్పదు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గత ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తరపున ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో వత్తిడి తీసుకురానున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు పేర్కొన్నారు. ఎన్నికల హామీల అమలులో సాచివేత ధోరణి అవలంభిస్తే ఉద్యమాలకు పార్టీ సన్నద్ధం కాగలదని హెచ్చరించారు. శుక్రవారం చిత్తూరు ఎస్‌టియు కార్యాలయంలో దాసరిచంద్ర అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక



ఎంపికైన పూతలపట్టు విద్యార్థులు



సోమల: విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలలోని నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తెలిపారు. వీరిలో ఎన్.మేఘన స్పోర్ట్స్ కోటలో నూజివీడు, మిగిలిన ముగ్గురు ఎ.అమృత వర్షిణి, దేవిప్రసాద్, లహరి వీరు ఇడుపులపాయలో మెరిట్ ప్రకారం అర్హత సాధించి ప్రవేశం పొందారు. స్పోర్ట్స్ కోటలో అర్హత సాధించడానికి సహకరించిన పీడీలను, మెరిట్‌లో సీట్లు సాధించినందుకు విద్యార్థులను, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

సోమల: సోమల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి నాగేశ్వరి ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. విద్యార్థి నాగేశ్వరిని పలువురు అభినందించారు.

కుప్పం ఇంజనీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి



ప్రజాశక్తి-కుప్పం: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తిని కలిపిస్తూ యుజిసి న్యూ ఢిల్లీ వారు ఉత్తర్వులు జారీ చేసినట్లు బిసిఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించడంతో పాటు అధునాతన పరిశోధనలను నిర్వహించడంతో యుజిసి కళాశాలకు 10సంవత్సరాల పాటు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం ప్రతిపత్తి సాధించడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, బోధన్యతర సిబ్బందితో పాటు విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు పట్టణంలో మహిళా పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని శుక్రవారం ఎస్పీ మణికంఠ చందోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం కుటుంబం సుస్థిరత ఎంతో అవసరం. ఈ సలహా కేంద్రం ద్వారా కుటుంబ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, మహిళలపై జరిగే హింసను తగ్గించడం లక్ష్యం అని ఎస్పీ అన్నారు.

కట్టమంచి, గంగినేని చెరువులను సుందరంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని కట్టమంచి, గంగినేని చెరువులను ఆధునిక హంగులతో సుందరంగా తీర్చిదిద్దుతామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. శుక్రవారం ఎమ్మెల్యే, మేయర్ అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి కట్టమంచి, గంగినేని చెరువు, కట్ట ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల విస్తీర్ణం, కాలువల పొడవు, ఆక్రమణలు తదితర అంశాలపై చర్చించారు. చెరువుకు సంబంధించి సర్వే రికార్డులను తెప్పించి పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువులకు నీళ్లు వచ్చే కాలువలను శుభ్రంగా ఉంచాలని, కాలువల్లో అడ్డంకులను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, కాలువలు ఆక్రమణలకు గురికాకుండా ఫెన్సింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో కట్టమంచి, గంగినేని చెరువు కట్టలను మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని, ప్రజల సౌకర్యార్థం ఆధునిక వసతులతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గంగినేని చెరువులో కొండమిట్ట, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల కోరిక మేరకు వారికి అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించడానికి అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నగరంలో ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించేలా సుందరీకరణ పనులు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి, ఇరిగేషన్ డిఈ హీరాలాల్ పాల్గొన్నారు.

మొక్క జొన్న విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ద్వారా విత్తనాలను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్ బాబు, సీఎంపిఏ మనోహర్ రైతులకు పంపిణీ చేశారు. మొక్కజొన్న, పశుగ్రాసం విత్తనాలు ఐదు కేజీలు చొప్పున అందించారు. టిడిపి ప్రభుత్వంలో రైతులను అన్ని విధాల ఆదుకొని సంవత్సరానికి రూ.20వేల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా బగళనత్తం గ్రామంలో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ శ్రీధర్, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, నరసింహులు, నారాయణ చారి, చలపతి, చిన్న కృష్ణ, సుబ్రీ, విజయ్ కుమార్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి టిడిపి కృషి

- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేత డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం కెంపసముద్రం గ్రామంలో విద్యార్థులకు రాజ్యాంగ్రం టీం వారి సహకారంతో పాఠ్య పుస్తకాలు, క్రీడ పరికరాలు, పాఠశాలకు వంట పాత్రలు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మెరుగైన విద్యాభివృద్ధికి అవసరమైన టెక్నాలజీని తీసుకురావడం జరుగుతుందన్నారు. అమ్మకు వందనం ద్వారా రూ.15వేలను విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆనంద రెడ్డి, నరసింహులు, మునస్వామి, నారాయణ చారి, ఆంజనేయ రెడ్డి, కన్నన్, చిన్న కృష్ణ, సుబ్రీ, కృష్ణ నాయక్, నందా రెడ్డి, రఫీ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాడి ఆవుల గర్భకోశ వ్యాధులపై అవగాహన

- పశుసంవర్ధక శాఖ ఏడి రూప సుందరి



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని వివిపురం పంచాయతీ పెద్ద కొండపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పాడి ఆవులకు గర్భకోసక వ్యాధి నివారణ కార్యక్రమం అవగాహన కార్యక్రమం ఏడి రూప సుందరి ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పెద్ద కొండపల్లి గ్రామంలో పాడి రైతులకు గర్భ కోసం వ్యాధి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలి పలు సూచనలు పాడి రైతులకు ఇచ్చారు. పాడి రైతులకు రూ.20వేల విలువ చేసే మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిఎస్ పశు సంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాలి

- ఎంఈవో శ్రీరాములు

ప్రజాశక్తి-సోమల: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీసి వారిని ఉన్నత స్థితికి చేరే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందిం చాలని కోరారు. శుక్రవారం సూరయ్యగారి పల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించి విద్యార్థులలో ఆంగ్ల మాధ్యమంపై ఎంత పట్టు ఉందన్న విషయాన్ని గ్రహించేందుకు వారిని పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్లో వెట్టి చాకిరీ

- విద్యార్థులతో గదులు శుభ్రం చేయించిన వాచ్‌మెన్



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం రాత్రి భోజనాలు అయిన తరువాత వాచ్ మ్యాన్ విద్యార్థుల చేత పారిశుధ్య పనులు చేయంచాడు. వసతి గృహంలోని వంట గది, హాల్‌ను శుభ్రం చేయించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంగా విద్యార్థులు మాట్లాడుతూ వార్డెన్ లేని సమయంలో ప్రతి రోజూ వాచ్మెన్ రాత్రి పారిశుధ్యం పనులు చేయిస్తున్నట్లు చెప్పారు. విషయంపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.

సంత సమస్యకు పరిష్కారం

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీలో రోడ్డుపైనే వారపు సంత నిర్వహిస్తూ వచ్చారు. ట్రాఫిక్ సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయంగా మంగళవారం ప్రజాశక్తితో 'సమస్యల సంత పట్టించుకోండి కొంత' పేరిట కథనం వెలువడింది. స్పందించిన అధికారులు శుక్రవారం వారపు సంతను ప్రత్యేక ప్రదేశంలో నిర్వహించేందుకు స్థలాన్ని శుభ్రం చేయించారు. కాగా ఆదివారం వారపు సంత స్థలంలోనే సంత నిర్వహించేలా చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి మోహన్ తెలిపారు. ప్రజాశక్తికి పలువురు అభినందనలు తెలిపారు.



శుభ్రం చేయించిన వారపు సంత స్థలం

రహదారి అస్తవ్యస్తం



ప్రజాశక్తి-విజయపురం: మండలంలోని శ్రీహరిపురం పంచాయతీ పరిధి మల్లారెడ్డి కండ్రిక నుంచి ఆదిఆంధ్ర వాడకు వెళ్లే దారి మట్టి రహదారి అస్తవ్యస్తంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి బురదమయంగా మారింది. దీంతో ఈ మార్గంలో ద్విచక్ర వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులంటున్నారు. పాదచారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఈ దారిలోనే వెళ్ళాల్సిన పరిస్థితి. రహదారి సౌకర్యం లేక ఇబ్బందులెదుర్కొవాల్సి వస్తోందని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేరుకుపోయిన మురుగు



ప్రజాశక్తి-పూతలపట్టు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న వేప్పేపల్లె గ్రామానికి వెళ్లు రహదారి పక్కన ఉన్న మురికి నీటి కాలువలో మురుగు పేరుకుపోయి భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు కాలువల్లోనే నిండుకుంది. కాలువలను శుభ్రం చేయకపోవడంతో భరించలేని దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రజలు కోరుతున్నారు.

మండల అభివృద్ధికి నిధులివ్వండి

- ఎంపికి వంశీ చౌదరి వినతి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షులు వంశీ చౌదరి అన్నారు. శుక్రవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావును చిత్తూరు ఎంపీ కార్యాలయంలో కలిసి మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు. అనంతరం దుశ్శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

అభినందనలు

ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావుకు శుక్రవారం మండల టీడీపీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నేతలు ఎంపిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జయప్రకాశ్ నాయుడు, జనార్దన్ గౌడ్, ధరణి, ప్రకాష్ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, అమరావతి కోదండ యాదవ్, అంబికమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురంలో..

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: గ్రామంలోని సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే కేంద్ర నిధులతో సమస్యలను తీర్చి, జీడీ నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా అని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ పురం టీడీపీ కార్యాలయంలో నాయకులు రాజశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో ఎంపీతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మోహన్ నాయుడు, మాధవ నాయుడు, శేఖర్ వరదరాజులు పలువురు పాల్గొన్నారు.

ఇది సిమెంటు రోడ్డేనట..!

- నీళ్లు తొలగిస్తే బయటపడింది..
- ప్రజాశక్తి వార్తకు స్పందన



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని కొత్తపల్లి పంచా యతీ 49కొత్తపల్లి మిట్ట గ్రామం నుంచి విలాసవపురం గ్రామా నికి వెళ్లే దారిలో సిమెంటు రోడ్డుపై నిళ్లు నిలిచిపోయాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులెదుర్కొన్నారు. ఈ విష యంగా శుక్రవారం 'ఇది.. సిమెంట్ రోడ్డంట...!' అనే వార్త శుక్రవారం ప్రజాశక్తి దినపత్రికలో కథనం ప్రచరణమైనది. దీనిపై సంబంధించిన సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు కొత్తపల్లి గ్రామ సర్పంచ్ డివి డిల్లెయ్య పంచాయతీ సెక్రెటరీ కోదండరామిరెడ్డి సమన్వయంతో సమస్య ఉన్న ప్రదేశంలో మోటారు సహాయంతో బురద నీళ్లను బయటికి పంపి సమస్యను పరిష్కరించారు. రోడ్డుపై బురద నీటిని మోటార్ సాయంతో తీసివేయడంతో అది సిమెంట్ రోడ్డు లాగా కనబడుంది. అంతకు ముందు రోడ్డుపై నీళ్లు నిలిచి ఉండడంతో నానా రకాలుగా ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు ప్రజా సమస్యను తీర్చినందుకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

చేనేత సమస్యలు పరిష్కరించండి: రెడ్డిబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ప్రభుత్వ ఆదరణ కరువై బతుకుతున్నారని వారి సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి తోడ్పడాలని జౌళిశాఖ మంత్రి సవితమ్మకు జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సుంకర చిన్నరెడ్డిబాబు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో నిర్వహించిన చేనేత ఆత్మీయ సదస్సుకు హాజరైన మంత్రి సవితకు ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రెడ్డి బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఉపకులాలన్నీ కలిపి చేనేత కులంగా జీవో ఇవ్వాలని, ఉచిత విద్యుత్తు, చేనేతకు బీమా, చేనేత భవన్ నిర్మాణానికి ఐదు సెంట్ల భూమి, చేనేత, మరమగ్గాల రుణాలను మాఫీ చేయాలని, చేనేతలకు ఉపయోగించే ముడి సరుకును క్రమబద్ధీకరించి 50 శాతం రాయితీతో అందించాలని, ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషి యా ఇవ్వాలని, నేత బజార్లు ఏర్పాటు చేయాలని, చేనేత ఉత్పత్తులపై జీరో శాతం జీఎస్టీతో అమ్మకాలు నిర్వ హిం చుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బాల వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటేష్, రవీంద్ర పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న చేనేత ఐక్యవేదిక నాయకులు

సీఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: నీడిల్‌కి చెందిన సిఐ ఇన్‌స్టిట్యూట్ ఈనెల 11వ తేదీ విడుదల చేసిన సిఏ అండ్ సిఎంఎ పరీక్ష ఫలితాలలో ఎమరాల్డ్స్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేశారని ఆ సంస్థ డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ తెలిపారు. స్థానిక ఎల్‌ఐసి రోడ్డులోని ఆ కళాశాల ప్రాంగణంలో వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వెంకటేష్ యాదవ్ 492, చరణ్ సాయి 377, దిలీప్ 365 మార్కులతో టాపర్లుగా నిలిచారని, మొత్తం 69. 76 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. కొలకత్తాకు చెందిన సీఎం ఇన్‌స్టిట్యూట్ ఫలితాలలో తమ విద్యార్థులు ఎం రాధిక 312, ప్రణవ్ 304, లిఖిత298, సుశీలేంద్ర 292 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని, ఇందులో 91.04 శాతం ఉత్తీర్ణత సాధిం చారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఎందుకు సహకరించిన అధ్యాపకులకు కృతజ్ఞత లు తెలిపారు.



మాట్లాడుతున్న ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పెంచలయ్య

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని బండతిప్పనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్టూడెంట్ కిట్‌ను టీడీపీ నేతలు పంపిణీ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచిగా చదవాలని వారి కుటుంబాలకి గ్రామానికి దేశానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ మణి, బసవరాజు, వాజిత్, అప్పి, రాజప్ప, విజయ్ కుమార్, బుజ్జి పాల్గొన్నారు.

ఇంద్రధనుస్సు కనువిందు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమలలో శుక్రవారం సాయంత్రం ఆకాశంలో ఇంద్రధనస్సు కనువిందు చేసింది. మేఘావృతమైన ఆకాశం ఒకసారిగా చిరుజల్లులతో ప్రారంభమై కొంతసేపు ఓ మోస్తరు వర్షం కురిసింది. అనంతరం మబ్బులు కనుమరుగు కాగా ఆకాశంలో ఇంద్రధనస్సు చూపరులను ఆకట్టుకుంది. చిన్నారులు ఇంద్రధనస్సును చూసి ఎంతో ఆనందపడ్డారు. కొందరు తమ చర్వానీలలోని కెమెరాల ద్వారా ఇంద్రధనస్సును ఫోటోలు తీసుకోవడం కనిపించింది.



పట్టు పురుగుల పెంపకంపై రైతులకు శిక్షణ



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్ళపల్లి రైతు సేవా కేంద్రంలో పట్టు పరిశ్రమ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం డాక్టర్ కె.పి.కిరణ్ కుమార్ శాస్త్ర వేత్త పట్టు పురుగుల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. చక్కగా పట్టు పురుగు పెంపకం ప్రభుత్వం ద్వారం వచ్చే రాయితీలను వివరించారు. వీటివల్ల రైతు కుటుంబాలకు మంచి ఆదాయం వస్తుందని చెప్పారు. గత మాధురి లేకుండా ఇప్పుడు ఎంతో పట్టు పరిశ్రమలో నూతన మార్పులు వచ్చాయని వాటికి తగిన శిక్షణను ఇచ్చారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి 100మంది పైగా రైతులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎడి మోహన్, కార్యదర్శి ధనలక్ష్మి, సర్పంచ్ ఆనంద్ రెడ్డి, శశి ఎంపీటీసీ హరి, విజయ శంకర్ రెడ్డి, ఎస్ఓ గణేష్, యుఎస్ఏ ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

'ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వర్తింపజేయాలి'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఇంటర్మీడి యట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వర్తింప చేయాలని తెలుగునాడ ఇంటర్మీడియట్ అధ్యాపకుల సంఘం నాయకులు శుక్రవారం విజయవాడలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు శరత్ చంద్రశేఖర్, వేణుగోపాల్, రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 443ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత టీడీపీ హయాంలో మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తూ ఉండడం జరిగిందన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లను ఆపివేసిన విధంగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆపివేయడం జరిగిందన్నారు. దీని కారణంగా వేలాదిమంది విద్యార్థులు ఖాళీ కడుపులతో పస్తులతో కళాశాలలకు హాజరు కాలేక కళాశాల నుండి డ్రాప్ అవుట్‌గా వెళ్లి పోవడం జరిగిందన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన మాజీ సర్పంచ్



ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మాజి సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు జయశంకర్ శుక్రవారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ఉన్సిగానిపల్లి మాజీ సర్పంచ్ మహాదేవి, జయశంకర్ కుటుంబం మీద గత ప్రభుత్వం కక్ష సాధింపుతో అక్రమ కేసులు బనాయించడం జరిగిందని ఆయనకు వివరిం చారు. తమపై అక్రమ కేసులు పెట్టిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకొని, కేసులు ఎత్తివేయాలని వినతి పత్రం అందించారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందిస్తూ మనోధైర్యంగా ముందుకెళ్లాలని తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని రాజుపల్లి పంచాయతీ కమ్మినాయుని పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్థానిక నాయకులు భాను ప్రతాపరెడ్డి విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య సామగ్రితో పాటు, నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించాలని కోరారు.



కార్యక్రమంలో హెచ్ఎం ఎం.రెడ్డి రమేష్, ఉపాధ్యాయులు జె.ఎస్ వాసు, మంజునాథ్ రెడ్డి, గ్రామస్తులు బాలాజీ, వెంకటాకృష్ణరెడ్డి, కృష్ణారెడ్డి, గణేష్, హరి, అమర్నాథ్, మునీంద్రా పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకున్నది. ఏఎస్ఐ మల్లప్ప ఇచ్చిన సమాచారం మేరకు.. అన్నమయ్య జిల్లా వాయల్పాడు మండలం చెందిన మధు కుమార్, నాగరాజ్, భరత్ కుమార ముగ్గురు బుధవారం సూళ్లూరుపేట నుంచి వాయల్పాడుకు ద్విచక్ర వాహనంలో వెళుతూ మొగిలి ఘాట్‌లో అడవి పందులు అడ్డు రావడంతో వాటిని తప్పించబోయి ద్విచక్ర వాహనం బోల్తా పడిందన్నారు. ఈ సంఘటనలో మధు కుమార్‌కు తీవ్ర గాయాలు కాగా పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స చేపట్టి మెరుగైన చికిత్స కోసం వేలూరు సీఎంసికి తరలించారు. అక్కడి నుంచి తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. గురువారం రాత్రి పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మధు కుమార్ మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు స్వాహా

- వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-పుంగనూరు: నిరుద్యోగ యువకులకు బెంగళూరులో ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని కాలయాపన చేస్తుండడంతో విసుగుచెంది నిరుద్యోగ యువకున్ని అన్నా దాడి చేసిన సంఘటన పుంగనూరు పట్టణంలో చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. పుంగనూరు పట్టణంకు చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు రిత్విష్ డిగ్రీ వరకు చదువుకుని నిరుద్యోగిగా ఉన్నాడు. పట్టణానికి చెందిన మహేంద్ర బెంగళూరులో ఉద్యోగం ఇప్పిస్తానని నగదు రూ.50 వేలు తీసుకున్నాడు. నెలలు కావస్తున్న ఉద్యోగం మాత్రం ఇప్పించలేదు. దీనిపై వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. రిత్విష్ అన్న శ్రావణ్ కుమార్ మహేందర్ రెడ్డిపై కర్రతో దాడి చేసి గాయపరిచాడు. తలకు బలమైన గాయం తగలడంతో అతని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పుంగనూరు: ఆటోకి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం మలుపు వద్ద ఢీకొనడంతో అదుపుతప్పి బోల్తా పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పుంగనూరు పట్టణానికి చెందిన రామయ్య కుమారుడు టి.చంద్ర (47), చలపతి, కెలవతి గ్రామంలో అతని అమ్మ గంగులమ్మ ఉన్నదని ఆమెను పుంగనూరుకు తీసుకురావడానికి అతని సొంత ఆటోలో బయలుదేరాడు. చౌడేపల్లి మండలం పుదీపట్ల మలుపు వద్ద ఆటో తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనింది. దీంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కళావతమ్మ, వెంకటేశులకు తీవ్ర గాయాలు అయ్యాయి.

పేకాట రాయుళ్ల అరెస్ట్



- నగదు స్వాధీనం

ప్రజాశక్తి-పుంగనూరు: పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి 16మంది జూదర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం పుంగనూరు అర్బన్ సీఐ జయరామయ్య ఆదేశాల మేరకు జూదం ఆడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. పుంగనూరు మండలం, కమతంపల్లి వద్ద గల కానుగచెట్టు కింద పేకాట స్థావరంపై దాడి చేసి, పేకాట ఆడుతున్న 16 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి పందెం డబ్బులు రూ.36,280లు, 12సెల్ ఫోన్లను, 5మోటార్ సైకల్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆటోను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

- 460 లీటర్ల పాలు నష్టం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని పాతూరు నాత్తం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు ఆటో తోలి జీవనం తాగించేవాడు. ఈ క్రమంలో రోజులాగే సాయంత్రం గ్రామ గ్రామాల్లో పాలు సెంటర్ల వద్దకు వెళ్లే క్రమంలో లాస్ట్ పాయింట్ అయినా గంగినాయన పల్లి గ్రామానికి వెళ్లే గ్రామంలో బైరెడ్డిపల్లి టు పుంగనూరు జాతీయ రహదారిలోని సర్కారు తోపు వద్ద వెళుతుండగా ఆటో వెనుక వైపు నుంచి టెంపో గుద్దడంతో ఆటో వ్యవసాయ పొలాల్లోకి దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. రాత్రి సమయం కావడంతో వెనకవైపు నుంచి గుద్దిన వాహనం అక్కడ నుంచి వెళ్లిపోయింది. దీంతో 460లీటర్ల పాలు నేలమట్టమయింది. ఆటో డ్రైవర్ కోటేశ్వరరావుకు తలకు బలమైన గాయాలు కుడిచే భుజం నుంచి తొలగిపోయింది ఇతన్ని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి మెరుగైన చికిత్స కోసం కుప్పం పిఈఎస్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.



కర్ణాటక మద్యం స్వాధీనం

- వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-శాంతిపురం: అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం స్వాధీనం చేసుకున్నట్లు రాళ్ళబుదుగూరు పోలీసులు తెలిపారు. వివరాలు.. శుక్రవారం రాళ్ళబూదుగూరు పోలీసులు బృందం గెసికపల్లి కుప్పం రాష్ట్ర రహదారిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చిన్నకరగట్ట గ్రామానికి చెందిన గోవిందరాజులు కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న 15లీటర్ల టేట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నారు. కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న గోవిందరాజులను అదుపులోకి తీసుకుని తన వద్ద నుంచి కర్ణాటక మద్యాన్ని స్వాదీనం చేసుకొని అతనిపై ఎక్సైజ్ కేసు నమోదుచేసి రిమాండుకు తరలించినట్లు రాళ్ళబూదుగూరు ఎస్ఐ నరేష్ తెలిపారు.

పుంగనూరు: కర్ణాటక మద్యాన్ని అక్రమంగా పుంగనూరుకు తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ నరసింహులు శుక్రవారం తెలిపారు. అక్రమ మద్యం విలువ సుమారు రూ.4లక్షల ఉంటుందని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో దాడులు చేపట్టామన్నారు. మండలంలోని పుంగనూరు-ములబాగిల్ రోడ్డు, డాన్ బోస్కా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దపంజాణి మండలం గల్లావారిపల్లికి చెందిన జగపతి కర్ణటక మద్యాన్ని టొయోట కారులో తీసుకొస్తుండగా గుర్తించి అదుపులోకి తీసుకొని మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.



ఆడుకుంటూ కింద పడ్డ చిన్నారి

- చికిత్స పొందుతూ మృతి

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ దళితవాడకు చెందిన రాజేంద్ర కవిత దంపతుల కుమార్తె నవ్య(7) ఈనెల ఏడవ తేదీ ఆదివారం స్నేహితులతో కలిసి ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయింది. కుడి చేయి ఇరిగింది. కట్టు కట్టడంతో బ్లడ్ సర్కులేషన్ ఆగిపోయింది. పీలేరు హాస్పిటల్‌లో శుక్రవారం మృతి చెందింది. నవ్య దళితవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది. విషయం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమళ, ఎంఈఓలు శ్రీరాములు, శివ రత్నమ్మ, ఉపాధ్యాయులు ఎల్లయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా నవ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

సాంకేతిక సమస్యలు సత్వరం పరిష్కరించాలి

- ఈఈ మహేశ్వర్ రెడ్డి



ప్రజాశక్తి-పుంగనూరు: సబ్ స్టేషన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తిన వాటిని సత్వరమే పరిష్కరించాలని ట్రాన్స్ఫార్మర్స్ ఈఈ మహేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం షిఫ్ట్ ఆపరేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విధుల్లో సక్రమంగా పనిచేసే విద్యుత్ అంతరాయం లేకుండా అధిగమించాలన్నారు. విద్యుత్ నిరంతర సరఫరాపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తెలుత్తకుండా చూడాలన్నారు. పుంగనూరు, పెద్దపంజాణి, చౌడేపల్లి షిఫ్ట్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏడి రవికుమార్, ఏఈలు వాసు, అజయ్‌బాబు, ధనుంజయ మూర్తి, శశిధర్, నవీన్ కుమార్, రిటైర్డ్ ఏఈ సురేష్ పాల్గొన్నారు.